# 24న పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈ నెల 24న ఖమ్మంలోని బీవికె హాల్లో పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేంద్రరావు, పురిమళ్ల సునంద (భోగోజు) తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో పురిమళ్ల ఫౌండేషన్ను ప్రారంభించామన్నారు. 'మాతాతగారు నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అంద చేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి



ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ- పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కాం అందచేస్తు న్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు.

**భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారం**

ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేస్తున్నామని సునంద తెలిపారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భోగోజు సముద్రమ్మ- పురుషోత్తం స్మారక పురస్కారాన్ని 2019లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీ నర్సమ్మకి, 2020లో ప్రముఖ సాహితీ వేత్త, ఆంగ్ల అధ్యాపకులు కీ.శే పొత్తూరి వేంకట సుబ్బారావుకు, 2021లో ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్కి, 2022 లో ప్రముఖ కవయిత్రి రచయిత్రి, కీ.శే భైరి ఇందిరకి, 2023లో ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు, 2024లో ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందదేశామని తెలిపారు.

**పురిమళ్ల శ్రీరాములు, పురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీలు**

అంతర్జాతీయ స్థాయిలో పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయ నున్నామని సునంద తెలిపారు.

పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు పొందిన ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్ (ఇల్లందు) రాసిన మైలంటని మహాలక్ష్మీ కథ, 4 వేల నగదు పొందిన ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన ఇంథనం కథ గెలుచుకుందన్నారు. 3వేల నగదు పొందిన తృతీయ బహుమతిని జీవి హేమలత (గుంటూరు) రాసిన గ్రహణం కథ గెలుచుకుం దన్నారు. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమ తులను మంత్రిపగడ శ్రీనివాసరావు (ఖమ్మం), పెమ్మరాజు విజయ రామచంద్ర (హైదరాబాద్). ఎస్వీఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి (కాకినాడ) రాసిన కథలు గెలుచుకున్నా యన్నారు. పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతిని చిందం రమేష్(జగిత్యాల) రాసిన కవిత, 3 వేల నగదు ద్వితీయ బహుమతిని పొత్తూరి సీతారామరాజు (కాకినాడ) రాసిన సాగనీ పయనం కవిత, 2 వేల నగదు తృతీయ బహుమతిని అవ్వారు శ్రీధర్ బాబు(నెల్లూరు) రాసిన జూమ్ చేయ్ కవిత గెలుచుకుం దన్నారు. వెయ్యి రూపాయల పొందే కన్సోలేషన్ బహుమతులను శింగరాజు శ్రీనివాసరావు (ఒంగోలు), కటుకోజ్వల రమేష్ (ఖమ్మం),మామిడిశెట్ట శ్రీనివాసరావు (పశ్చిమగోదావరి) రాసిన కవితలు

**గెలుచుకున్నాయన్నారు. బాలసాహిత్య సేవ**

'నాకిష్టమైన బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందచేస్తున్నామని' సునంద తెలిపారు. ఇప్పటికే నేను బాలల కోసం అనేక రచనలు చేశాను. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.